HYDERABAD METRO RAIL LIMITED
( A Government of Telangana Enterprise )

Press Release
Dt: 26.01 2025

**76th Republic Day Celebrated at Hyderabad Metro Rail Bhavan**

The 76th Republic Day Celebrations were held with patriotic fervor at Hyderabad Metro Rail Bhavan today. HMRL and HAML MD Mr NVS Reddy unfurled the National Flag. Addressing the staff, he recalled the struggles and sacrifices of the freedom fighters on this occasion.

Mr NVS Reddy stated that DPRs for the 5 metro phase 2 corridors including airport connectivity from various parts of the city have been sent to the GoI. In line with the vision of the Chief Minister, DPRs are also being prepared for Medchal and Shamirpet corridors. The Metro MD further indicated that the Chief Minister has also requested the Union Housing and Urban Development Minister to expedite the approval of the DPRs and pave the way for the construction of the Metro.

He also informed that the demolition of affected properties in the old city is going on at a fast pace. Mr NVS Reddy stated that these metro corridors will contribute a lot in developing Hyderabad as a global city. In the wake of the acceleration of the Metro expansion work, he asked the HMRL engineers and employees to be re-energized and work with new energy for the development of Hyderabad.

Metro officials and staff participated in the program.

-Public Relations Officer
Hyderabad Metro Rail Limited

HYDERABAD METRO RAIL LIMITED
( A Government of Telangana Enterprise )

పత్రికా ప్రకటన

జనవరి 26, 2025

**హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో నేడు ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మెట్రో రైల్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

శ్రీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎయిర్పోర్టు కనెక్టివిటీతో సహా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ కింద 5 కారిడార్లకు డీపీఆర్ ను సిద్ధం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని, ముఖ్యమంత్రి గారి విజన్ కి అనుగుణంగా మేడ్చల్, షామీర్ పేట్ కారిడార్లకు కూడా డీపీఆర్ లు రూపొందిస్తున్నామని అన్నారు. డీపీఆర్ లకు త్వరితగతిన అనుమతులిచ్చి, మెట్రో నిర్మాణానికి మార్గం సుగమం చేయవలసిందిగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కూడా ముఖ్యమంత్రి గారు కోరడం జరిగిందని మెట్రో ఎండీ తెలిపారు. ఇప్పటికే పాతనగరంలోని మెట్రో పనులకు సంబంధించి ప్రభావిత ఆస్తుల కూల్చివేతలు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్ గ్లోబల్ నగరంగా అభివృద్ధి చేయడంలో ఈ మెట్రో కారిడార్లు ఎంతో దోహదపడతాయని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో విస్తరణ పనులు వేగవంతం అవుతున్న నేపథ్యంలో హెచ్ఎంఆర్ఎల్ ఇంజనీర్లు మరియు ఉద్యోగులు పునరంకితం కావాలని, హైదరాబాద్ అభివృద్ధిలో కొత్త శక్తితో పని చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మెట్రో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

HYDERABAD METRO RAIL LIMITED
( A Government of Telangana Enterprise )

పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్



